AUM SRI SAI RAM

SRI SATHYA SAI SEVA ORGANISATIONS
TELANGANA

P Venkat Rao
State President

: 9000 511 567
: saipvrao246@gmail.com

Cir.No.15/2021/SP/TS Date: 03-03-2021

# శ్రీ సత్యసాయి సేవా సంస్థల నియమ నిబంధనల అవగాహనపై అఖిల భారత అధ్యక్షులచే వెబినార్ సమావేశం

(తేది: 7-3-2021, ఆదివారము సా|| గం. 04:30 నిమిషాలకు)

ఆత్మీయులైన సాయి సోదర సోదరీమణులకు,

సాయిరాం!

ఆధ్యాత్మిక సాధనలో "క్రమశిక్షణ" అనునది సమగ్రమైన మరియు అత్యంత ప్రధానమైన అంశమని, క్రమశిక్షణా పూర్వక సాధనయే సరియైనదని భగవాన్ బాబావారు ఎన్నో మార్లు గుర్తు చేసి యున్నారు. అందులకై మనందరిపై ప్రేమతో మన ప్రియతమ భగవాన్ బాబావారు, శ్రీ సత్యసాయి సేవా సంస్థల చార్టర్, నియమ నిబంధనలను దయతో అనుగ్రహించిన విషయము అందరకు విదితమే. కావున సంస్థలోని ప్రతి సభ్యుడు / సభ్యురాలు శ్రీ సత్యసాయి సేవా సంస్థల చార్టర్, నియమ నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండడం తప్పనిసరి.

శ్రీ సత్యసాయి సేవా సంస్థల సరిక్రొత్త (Latest) నియమావళి (DIVINE CHARTER) ఇప్పటివరకు అప్ డేట్స్ తో ఉన్న నియమ నిబంధనలు మీకు ఇదివరకే అందించబడినవి. మరియు రాష్ట్ర అధ్యక్షులు వీటిని స్థానిక భాషలలో కూడా అందరికీ అందజేయుదురు. స్వామివారి శతజయంతి వేడుకల లోపు అందరూ నియమావళిపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నది ఆకాంక్ష.

నియమావళిపై సంస్థలోని అందరు సభ్యులు అవగాహన కలిగి ఉండి, వాటిని పాటిస్తూ ఒకేరకమైన క్రమశిక్షణతో కార్యక్రమాలు చేపట్టినప్పుడు మన ఐక్యత దృఢమై, వ్యక్తిగత మరియు సామూహిక సాధన మరింత బలోపేతమవుతుంది.

ఈ దిశలో భాగంగా తేది: 7-3-2021, ఆదివారము సా|| గం.04:30 నిమిషాలకు సంస్థ నియమావళిపై ఈ క్రింద ఇవ్వబడిన లింక్ ద్వారా ప్రెజెంటేషన్ నిర్వహించబడుతుంది.

http://ssssoindia.org/live

లేదా

http://youtube.ssssoindia.org

ఈ వెబినార్ లో భారతదేశంలోని అన్ని సమితిల, భజన మండలిల కన్వీనర్లు, కో-ఆర్డినేటరులు, జిల్లా బాధ్యులు అందరూ తప్పక పాల్గొనవలెను.

రాష్ట్ర అధ్యక్షులకు, జాతీయ కౌన్సిల్ సభ్యులకు, జాతీయ సమన్వయ కర్తలకు, రాష్ట్ర ఉపాధ్యక్షులకు వేరే లింక్ త్వరలో పంపబడుతుంది.

సదా సాయి సేవలో,

నిమిష పాండ్య,

అఖిల భారత అధ్యక్షులు

గమనిక : అఖిల భారత అధ్యక్షులు పైన తెలిపిన సంస్థ నియమావళి వెబినార్ లో జిల్లా అధ్యక్షులు / కార్యనిర్వాహక అధ్యక్షులు పాల్గొంటూ, జిల్లా, సమితి, భజన మండలి బాధ్యులు అందరూ తప్పక పాల్గొనేలా ప్రోత్సహించవలసినదిగా జిల్లా / కార్య నిర్వాహక అధ్యక్షులకు మనవి.

ప్రేమతో,

సదా సాయి సేవలో,

P. Venkat Rao

పి.వెంకట్రావ్